**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Khammam**

**OCTOBER 1998**

ఈనాడు

ఈనాడు ఖమ్మం    మంగళవారం 3 నవంబరు 1998

## మానసిక వికలాంగులను

# అక్కున చేర్చుకొంటున్న 'శ్రద్ధ ఫౌండేషన్'

మధిర, నవంబరు 2 (న్యూస్‌టుడే): సమాజంలో చీదరింపులు, ఈసడింపులకు గురై ఎటువంటి ఆదరణకు నోచుకోక వీధులవెంట తిరుగుతున్న మానసిక వికలాంగులకు తోడ్పాటునందిస్తోంది ముంబయిలోని శ్రద్ధ రిహ్యాబిలిటేషన్ ఫౌండేషన్. అనాథలైనవారిని మానసిక వికలాంగులను అక్కున చేర్చుకొని వారికి చికిత్స చేయటమే ఈ సంస్థ లక్ష్యం. మధిర పరిసర కృష్ణాజిల్లా వత్సవాయి మండలం మాచినేనిపాలెం గ్రామానికి చెందిన బాణోతు వాణి(30) మానసిక వ్యాధికి గురై నాలుగు నెలలక్రితం మధిరలో రైలెక్కి ముంబయి చేరుకుంది. అక్కడ బోరివెల్లి ప్రాంతంలో రోడ్డుపై తిరుగుతూ చెత్తకుప్పల దగ్గర పారేసిన ఆహారాన్ని తింటూ జీవిస్తుండగా ఈ సంస్థకు చెందిన సంఘసేవకులు తీసుకెళ్లి ఆశ్రయం కల్పించారు. వ్యాధి నివారణకు చికిత్స చేశారు. ప్రాథమికంగా వారు ఈమె చేసుకునే పనుల్లో శిక్షణనిచ్చారు. వాణిని ఆమె గ్రామంలో విడిచిపెట్టేందుకు సంస్థకు చెందిన సంఘసేవకులు సుప్రియ సిన్హ, మనీషా సుర్వే, లక్ష్మణదం మధిరకు చేరుకున్నారు. తెలుగుభాషరాని వీరిని చూసి జనం గుమిగూడారు. ఈ విషయం ఆనోట ఈనోట పోలీసుల వరకు వెళ్లటంతో వీరిని స్టేషన్‌కు పిలిపించారు. సి.ఐ. రామమూర్తి వీరినుంచి వివరాలను తెలిపారు. వారుచెప్పిన వివరాల మేరకు సి.ఐ. ముంబయిలోని ఆసంస్థ కార్యాలయానికి ఫోన్‌చేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘసేవకురాలు సుప్రియసిన్హా విలేకరులతో మాట్లాడారు. ముంబయికి చెందిన మానసిక చికిత్స నిపుణులు భరత్‌వత్వానీ, స్మితా వత్వానీలు, పది సంవత్సరాల క్రితం స్వచ్ఛందంగా ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. ఇప్పటివరకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మంది రోగులకు చికిత్సచేసి వారి ఇళ్లకు క్షేమంగా పంపినట్లు వివరించారు. వీరి వెంట వాణితోపాటు గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం పెదమద్దూరు గ్రామానికి చెందిన లాల్సమ్మ(35), తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలం మసగొండ గ్రామానికి చెందిన రాందాసు (42) ఉన్నారు. చికిత్స అనంతరం వీరిని కూడా వీరి గమ్యస్థానాలకు చేర్చేందుకు తీసుకొచ్చారు. మానసిక వికలాంగులపట్ల వీరు చూపిస్తున్న కరుణ, చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. మధిర పోలీసులు వారి వాహనంలో వీరిని మాచినేనిపాలెం పంపారు.



కూర్చున్నవారు శ్రద్ధ ఫౌండేషన్ సభ్యులు. నిల్చున్నవారు మానసిక వికలాంగులు

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**PRAJA SAKTI**
**Khammam**

**OCTOBER 1998**

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

గురువారం 29-10-98

# ఖమ్మం జిల్లా



## మతి స్థిమితం కోల్పోయిన మహిళను ఇంటికి చేర్చిన 'శ్రద్ధా'

ANDHRA PRADESH

News

TELUGU

EEANADU

Karimnagar

JULY 2012

ఈనాడు

Karimnagar 10.07.2012

# 25 ఏళ్ల క్రితం అదృశ్యం.. నేడు ప్రత్యక్షం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: యుక్త వయసులో అదృశ్యమైన తమ వాడి కోసం ఓ కుటుంబం పరితపించింది. అన్ని చోట్ల వెతికింది. విస్తృతంగా గాలించింది. అయినా అతని ఆచూకీ లభించలేదు. చేసేదేమి లేక అన్ని ఆశలు వదులుకుంది. కానీ 25 సంవత్సరాల తర్వాత ఆ వ్యక్తి మళ్లీ ప్రత్యక్షమవడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కరీంనగర్ జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వెన్నం అనసూర్య, చంద్రయ్య దంపతులకు ముగ్గురు కొడుకులు రెండో కొడుకు నర్సయ్య 1987లో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. కుటుంబీకులంతా అతని కోసం గాలించినా ఫలితం లేకపోయింది. నర్సయ్య మతిస్థితిమితం కోల్పోయి



నర్సయ్యను (పసుపు రంగు టీషర్టు) సోదరి సువర్ణకు అప్పగిస్తున్న సంస్థ ప్రతినిధులు

25ఏళ్లుగా హైదరాబాద్‌లో తిరుగుతున్నాడు. మహారాష్ట్రకు చెందిన శ్రద్ధ రిహాబిలిటేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు మతిస్థితిమితం లేని వారిని అక్కున చేర్చుకుని చికిత్స అందిస్తారు. ఈ క్రమంలో 2012 జనవరి 1న సంస్థ ప్రతినిధులు హైదరాబాద్‌లో పర్యటిస్తుండగా మతిస్థిమితం లేని నర్సయ్యను ఆశ్రమానికి తీసుకెళ్లారు. మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ భరత్‌వాత్వాని నర్సయ్యకు వైద్యం అందించారు. వారం రోజుల క్రితం బాగుపడిన అతన్ని విచారించగా చిరునామా తెలిపాడు. సంస్థ ప్రతినిధులు మహారాష్ట్ర వాసి విజయ్‌బ్రహ్మణి, తూర్పు గోదావరి జిల్లా చిట్టిచెర్వు గట్టుకు చెందిన కిషోర్‌కుమార్ కలిసి నర్సయ్య(50)ను సోమవారం సాయంత్రం ఎల్లారెడ్డిపేటకు తీసుకువచ్చారు. సోదరిణి సువర్ణకు అప్పగించారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**PRAJA SAKTI**
**Karimnagar**

**JULY 2012**

Karimnagar 10.07.2012

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం


# యువకుడిగా వెళ్లాడు...వృద్ధుడిగా వచ్చాడు...!

## 23 సంవత్సరాల తర్వాత స్వగ్రామానికి నర్సయ్య

ప్రజాశక్తి-ఎల్లారెడ్డిపేట

**క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో తన వాళ్లను కాదనుకున్నాడు. 23 సంవత్సరాల క్రితం ఇల్లు వదలి వెళ్లాడు. అనారోగ్యం పాలయ్యాడు. మానసిక రోగిగా తయరయ్యాడు. రోడ్లపై తిరిగాడు. ఈ మధ్యనే అతన్ని గుర్తించిన శ్రద్ధ రిహాబిలేషన్ ఫౌండేషన్ అనే సామాజిక కార్యకర్తలు ఏడునెలలుగా చికిత్స చేయించారు. అతని స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేటకు తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులకు అప్పగించారు. మానవత్వం ఇంకా బతికే ఉందని చాటారు...**

మండల కేంద్రంలోని వెన్నం చంద్రయ్య-అనసూయ దంపతులకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు.మేర కులానికి చెందిన చంద్రయ్య దర్జీ పనులు చేస్తూ వీరిని పోషించాడు. ఈ క్రమంలో 23 సంవత్సరాల క్రితం రెండో కుమారుడైన వెన్నం నర్సయ్య ఇంటి నుండి వెళ్లిపోయాడు. ఇప్పుడు ఆయన వయసు 50 సంవత్సరాలు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నర్సయ్య ఆచూకీ కోసం చాలాకాలం పాటు వెతికారు. ఫలితం దక్కలేదు. నర్సయ్య మృతి చెందాడని భావించిన కుటుంబ సభ్యులు ఆశలు వదులుకున్నారు. చేతికందచ్చిన కొడుకు కనిపించకపోవడంతో తల్లి అనసూయ మనోవేదనకు గురై కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందింది. అన్న సత్యనారాయణ సిరిసిల్లలో తన భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడు. తమ్ముడు మహేష్ మండల కేంద్రంలో టేలర్ వృత్తి చేసుకుంటూ తన తండ్రితో కలిసి జీవిస్తున్నాడు. సోదరిణులు కృష్ణవేణి, సువర్ణ, విజయకు వివాహాలయ్యాయి. కాలక్రమేణా నర్సయ్యను వారూ మరిచి పోయారు. అనివార్య కారణాలతో ఇంటి నుండి వెళ్లిన నర్సయ్య మానసిక రోగిగా తయారయ్యాడు. 7 నెలల క్రితం శ్రద్ధ రిహాబిలేషన్ ఫౌండేషన్ సామాజిక కార్యకర్తలైన విజయ్ బ్రహ్మణి, కిషోర్‌కుమార్‌కు తారసపడటంతో నర్సయ్యకు వారు చికిత్స చేయించి సోమవారం ఎల్లారెడ్డిపేటలోని బంధువులకు అప్పగించారు. లేదనుకున్న వ్యక్తిని 23 సంవత్సరాల తరువాత ఇంటికి తీసుకువచ్చిన సామాజిక కార్యకర్తలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



నర్సయ్యతో సామాజిక కార్యకర్తలు

# Upon reunion this elderly patient turned out to be the mother of a local politician

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI**
**Kakinada**

**SEPTEMBER 2016**



మంగళవారం 20 సెప్టెంబరు 2016

- 2001లో తొలిసారిగా 'కౌముది నికేతన్(తుని) నిర్వహించిన చిత్ర పోటీల్లో బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డు
- 2012 నుంచి 2014 వరకు ప్రఖ్యాత కోనసీమ చిత్ర కళాపరిషత్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో వరుసగా జ్యూరీ అవార్డులు కైవసం
- 2015లో కోనసీమ చిత్రకళాపరిషత్ రజతోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళా విమర్శకుడు సంజీవ్‌దేవ్ పేరుతో ఇచ్చే సంజీవ్ దేవ్ అవార్డు అందుకున్నారు.
- అమీర్ ఆర్ట్ అకాడమీ(నెల్లూరు) నుంచి జ్యూరీ అవార్డును అందుకున్నారు.
- ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య(టీడబ్ల్యూఏఏఎస్) వారు అమలాపురంలో నిర్వహించిన వర్క్‌షాపులో, విజయవాడ ఆర్ట్ సొసైటీ నిర్వహించిన ఆకృతి ఆర్ట్ గేలరీలో తన చిత్రాలను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు.

## 14 ఏళ్ల కిందట అదృశ్యమైన 'అమ్మ' తిరిగి వచ్చింది!

ఈమె జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తల్లి. 14 ఏళ్ల కిందట మానసిక స్థితిబాగాలేక ఇంటి వెళ్లి, మళ్లీ ఇన్నేళ్లకు ఆమె ఇప్పుడు ఇంటికి తిరిగొచ్చింది. ఎలాగంటే..- 9లో

## 14 ఏళ్ల తర్వాత అం

- మానసిక అస్వస్థతతో అదృశ్యమైన అర్తమూరు మహిళ
- చనిపోయి ఉంటుందని భావించిన కుటుంబ సభ్యులు
- పిండ ప్రదానం చేయడానికీ సన్నద్ధం
- సోమవారం అనూహ్యంగా తన వారిని చేరిన వైనం

శ్రద్ధ ఫౌండేషన్ సభ్యులను సత్కరిస్తున్న వీర్రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు (అంతరచిత్రం)14 ఏళ్ల తర్వాత ఇంటికి చేరుకున్న సుగుణావతి

అర్తమూరు (మండపేట) :

ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా పద్నాలుగేళ్లు. జాడ లేకుండా పోవడంతో చనిపోయి ఉంటుందని అయిన వాళ్లంతా అనుకున్నారు. గోదావరి పుష్కరాల్లో పిండప్రదానం చేయాలని కూడా భావించారు. కలలోనైనా ఊహించని విధంగా 14 ఏళ్ల క్రితం 49వ ఏట అదృశ్యమైన మహిళ కళ్ల ముందు ప్రత్యక్షమవడంతో ఆ ఇంట పండుగ వాతావరణం నెలకొంది. సినిమా కథను తలపించేలా ఉన్న ఈ ఘటన మండపేట మండలం అర్తమూరులో చోటుచేసుకుంది. ఎన్నడో అదృశ్యమై, ఇప్పుడు ప్రత్యక్షమైన ఆ మహిళ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తల్లి. నెక్ జిల్లా చైర్మన్, శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడు పడాల సుబ్బారెడ్డి సోదరి...వైఎస్సార్

# Upon reunion this elderly patient turned out to be the mother of a local politician

**ANDHRA PRADESH News**

**TELUGU**

**EEANADU East Godavari**

**19th & 20th SEPTEMBER 2016**

ఈనాడు తూర్పుగోదావరి

East Godavari, Monday, 19.09.2016



## పద్నాలుగేళ్ళక్రితం తప్పిపోయి.. అయినవారి వద్దకు చేరి

### వీర్రెడ్డి మాతృమూర్తి అర్తమూరు రాక ..సినీపక్కీలో అప్పగింత

**మండపేట, కేఎన్ఎన్ ప్రతినిధి :** అష్టైశ్వర్యాల్లో తులతూగుతూ పెద్ద కుటుంబంలో గౌరవ మర్యాదలతో జీవనం సాగిస్తున్న ఆమె అమాయకత్వంగా ఉండి ఆధ్యాత్మిక చింతనతో ఏదో ఊరు ఆలయానికి వెళదామంటూ ఇంట్లోంచి 14ఏళ్ళక్రితం వెళ్ళిపోయింది. మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో ఎక్కడెక్కడో తిరిగి ముంబాయి చేరింది. ఆమె కోసం కుటుంబసభ్యులు గాలించని చోటు లేదు. ఎప్పటికైనా వస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ ఉన్నారు. అచ్చు సినిమా కథలా అనిపించే ఈ కథనం జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి మాతృమూర్తి సుగుణావతిది. వివరాలిలా ఉన్నాయి. అర్తమూరు నుంచి వెళ్ళిపోయిన ఆమె ముంబాయి చేరింది. తిండి లేకపోవడంతో నీరసించి రోడ్డుపక్కన పడిపోయింది. మదర్‌థెరీస్సా స్వచ్ఛంద సేవాసంస్థ కార్యకర్తలు ఆమెను నిర్మల్‌హృదయ్ సంస్థలో చేర్పించారు. అక్కడ 13ఏళ్ళపాటు అనాథాశ్రమంలోనే గడిపింది. హఠాత్తుగా ఏడాది క్రితం టైఫాయిడ్ జ్వరం వచ్చింది. ఆరోగ్యం క్షీణించడంతో నిర్మల్‌హృదయ్ సంస్థ శ్రద్ధ పునరావాస కేంద్రానికి అప్పగించారు. వారు ఆమెకు చికిత్స చేయించారు. మానసిక నిపుణులచే వైద్యం చేయించారు. గతం గుర్తుకొచ్చింది. తనది కాకినాడ, అనపర్తి, అర్తమూరు అని చెప్పడంతో శ్రద్ధ సంస్థ నిర్వాహకులు ముంబాయి నుండి ఆమెను తీసుకుని సోమవారం ఉదయం అర్తమూరు చేరుకున్నారు. గ్రామంలో వాడవాడలా ఉండే వీర్రెడ్డి ఫ్లెక్సీలు చూసి ఆమె అతనే తన కుమారుడంటూ నిర్వాహకులకు చెప్పింది. దీని ఆధారంగా వీర్రెడ్డి ఇంటికి తీసుకువచ్చారు. ఒక్కసారిగా తల్లిని చూసి వీర్రెడ్డి తల్లడిల్లారు. షాక్ నుంచి తేరుకుని అమ్మను హత్తుకున్నారు. కుటుంబసభ్యులకు సమాచారం అందడంతో వీర్రెడ్డి సమీప బంధువులంతా చేరుకున్నారు. నమ్మాలో లేదో అనే మీమాంసలోనే గంటలు గడిచిపోయాయి. 14ఏళ్ళ తర్వాత అయినవాళ్ళందరినీ చూసిన ఆమె కన్నీళ్ళపర్యంతమైంది. స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు తమ తల్లిని తమకు అప్పగించడంతో సంతోషించిన వీర్రెడ్డి వారికి భారీబహుమానం అందజేసారు. తాను తీరిక చూసుకుని ముంబాయి వెళ్ళి నిర్మల్‌సంస్థ శ్రద్ధ సంస్థల పనితీరు పరిశీలించి వారికి ఆర్థికసహాయం అందజేయడంతోపాటు ఆ సంస్థల అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వీర్రెడ్డి తండ్రి రామ్మూర్తిరెడ్డి గతంలోనే మృతిచెందగా సోదరుడు శ్రీహరిరెడ్డి ఉన్నారు. వెంకటేశ్వరా పశువైద్యవిశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పడాల సుబ్బారెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, పడాల రామకృష్ణారెడ్డి తదితర సమీప బంధువులంతా వీర్రెడ్డి ఇంటికి చేరుకుని సుగుణావతిని పరామర్శించారు.

ఈనాడు తూర్పుగోదావరి

East Godavari, Tuesday, 20.09.2016

## ఎన్నాళ్లో వేచిన ఉదయం...

### 14 సంవత్సరాల తరవాత ఇంటికి చేరిన మహిళ



సుగుణావతి

**అర్తమూరు(మండపేట గ్రామీణం):** 2002 సంవత్సరంలో తప్పిపోయిన మహిళ తిరిగి 14 సంవత్సరాలకు తన రక్తసంబంధీకులు వద్దకు చేరుకున్న క్షణాలు అర్తమూరులో చోటుచేసుకున్నాయి. ముంబైకి చెందిన శ్రద్ధ పునరావాస సంస్థ ప్రతినిధులు రమాకాంత్ వివరాలు తెలియచేస్తూ మతిస్థిమితం లేనికారణంగా రైలు ఎక్కి ముంబై వెళ్లిన నల్లమిల్లి సుగుణావతి శివాజీనగర్‌లో స్పృహతప్పి పడిపోయింది. మదర్‌థెరీసా స్వచ్ఛందసంస్థ కార్యకర్తలు ఆమెను గుర్తించి నిర్మల్‌హృదయ్ సేవా సంస్థలో చేర్పించారు. టైఫాయిడ్ జ్వరంవచ్చి ఆరోగ్యం క్షీణించగా సంస్థ మెరుగైన చికిత్స నిమిత్తం శ్రద్ధా పునరావాస కేంద్రంకు అప్పగించారు. ఆమెకు మెరుగైన చికిత్సతోపాటు, మానసిక నిపుణులుచేత పరీక్షలుచేయించి మందులువాడగా ఆమెకు గతం గుర్తుకువచ్చి జిల్లా పేరు కాకినాడ, అర్తమూరు, రామవరం పేర్లు చెప్పింది. శ్రద్ధ పునరావాస సంస్థ అర్తమూరు గ్రామానికి తీసుకొచ్చి కనకదుర్గాదేవి ఆలయం సెంటర్ వద్దకు చేరుకోగా స్థానికులు ఆమెను గుర్తించి, జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు నల్లమిల్లి వీర్రెడ్డి, శ్రీహరిరెడ్డి ఇంటికి తీసుకువచ్చారు. ఆమె తమ్ముడు పడాల సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డిలను కూడా గుర్తించడంతో కుటుంబీకులకు అప్పచెప్పినట్లు సంస్థప్రతినిధి రమాకాంత్ తెలిపారు. తల్లి ఇంటికిచేరడంతో వీర్రెడ్డి కుటుంబం ఆనందంలో మునిగిపోయింది.

**ANDHRA PRADESH News**

**TELUGU**

**EENADU**
**West Godavari**

**AUGUST 2018**

ఈనాడు

ఖమ్మం 11-08-2018 ఆదివారం సంపుటి 22 సంచిక 146 THE LARGEST CIRCULATED TELUGU DAILY రూ. 8-00 పేజీలు 18+28 www.eenadu.net

Khammam, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

# అమ్మగా వెళ్లి అవ్వగా వచ్చింది

- మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయిన మహిళ
- ముప్పయ్యేళ్ల తర్వాత తిరిగొచ్చిన రామక్క
- పిల్లలను చూడగానే కన్నీటి పర్యంతం
- ఆప్యాయతను పంచిన పేగు బంధం

ఖానాపురం - న్యూస్‌టుడే

ముప్పయ్యేళ్ల క్రితం అనూహ్యంగా బిడ్డలకు దూరమైన ఓ అమ్మ.. ఇన్నాళ్ల తర్వాత నాటకీయ పరిణామాల మధ్య సొంత గూటికి చేరింది. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బండి రామక్కకు ఒక కుమారుడు..ఇద్దరు కుమార్తెలు. 30 ఏళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయిన ఆమె..ఒకానొక రోజు ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయింది. కుమారుడు, కుమార్తెలు ఐదేళ్లపాటు తల్లి కోసం పలు చోట్ల గాలించినా..ఆచూకీ లభించలేదు. రామక్క చివరకు ముంబయికి చేరింది. రామన్ మెగసెసె అవార్డు గ్రహీత భరత్ పట్వాని స్థాపించిన 'శ్రద్ధ రీహాబిలిటేషన్ ఫౌండేషన్' ఆమెను చేరదీసింది. కొన్నేళ్లపాటు వైద్య సేవలందించిన తర్వాత ఆమె ఆరోగ్యం ఇటీవలే కుదుటపడింది. తర్వాత ఆ సంస్థ ఆమెను ముంబయిలోని సేవా కంకణ్ ట్రస్టుకు అప్పగించింది. ట్రస్టు ప్రతినిధులు ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించాలని భావించారు. ఆమె చెప్పిన చిరునామా ఆధారంగా సంస్థ ప్రతినిధులు శుక్రవారం రామక్కను వరంగల్ రూరల్ ఇల్లా కోరుకొండపల్లికి తీసుకెళ్లారు. 'ఆ ప్రాంతంలో ఆమెకు సంబంధించిన వ్యక్తులెవరూ లేరని, ఆమె సంతానం ఖానాపురంలో ఉంటున్నారని' స్థానికులు చెప్పిన మీదట ఖానాపురం తీసుకొచ్చారు. వాహనం (మిగతా 6లో)



తల్లిని చూసి విలపిస్తున్న కుమార్తె పద్మ

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI &**
**NAMASTE TELANGANA**
**West Godavari**

**AUGUST 2018**

సాక్షి 8/1



శుక్రవారం తల్లి రామక్కను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న శ్రద్ధ ఫౌండేషన్ బాధ్యులు

# పేగుబంధం కలిసిన వేళ..!

- మతిస్థిమితం కోల్పోయిన తల్లి.. 30 ఏళ్ల క్రితం అదృశ్యం
- ఆచూకీ దొరక్క ఆశలు వదులుకున్న కుటుంబ సభ్యులు
- వృద్ధురాలిని అక్కున చేర్చుకున్న మహారాష్ట్రలోని శ్రద్ధ ఫౌండేషన్
- ఆమె కోలుకున్నాక కుటుంబ సభ్యులకు అప్పగింత

ఖానాపురం: ఒకటి కాదు.. రెండు కాదు.. సుమారు 30 ఏళ్ల క్రితం బిడ్డలకు దూరమైన ఓ తల్లి అకస్మాత్తుగా ప్రత్యక్షమైంది. మతిస్థిమితం సరిగ్గా లేక కనిపించకుండాపోయిన ఆ మాతృమూర్తి శుక్రవారం ఇంటికి చేరింది. ఇక ఆశలు వదులుకున్నాక.. తమ తల్లి కళ్ల ముందే కనిపించడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా సంకల్ ఆశ్రమ నిర్వాహకులు చేరదీశారు. ఆ తర్వాత ముంబైలోని శ్రద్ధ ఫౌండేషన్ బాధ్యులు తీసుకొచ్చి వైద్యం చేయించారు. దీంతో కోలుకున్న రామక్క వివరాలను కనుక్కునే క్రమంలో తన తల్లిగారి గ్రామం వరంగల్ జిల్లా కోరుకొండపల్లి అని చెప్పింది. దీంతో ఫౌండేషన్ ప్రతినిధులు రోహన్, సురేఖ, ప్రదీప్, నితీష్,

2 నమస్తే తెలంగాణ



రామక్కను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు


# 30 ఏళ్ల తరువాత ఇంటికి చేరుకున్న మహిళ

- చేరదీసిన శ్రద్ధా ఫౌండేషన్ నిర్వాహకులు
- ఆనందంలో కుటుంబసభ్యులు

ఖానాపురం, ఆగస్టు 10 : మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ మహిళ 30 సంవత్సరాల తరువాత ఇంటికి చేరుకుంది. ఈ సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన బండి రామక్క కొమురయ్య దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. 30 ఏళ్ల క్రితం బండి రామక్క అనారోగ్యానికి గురై మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు చాలాకాలం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు రామక్కపై ఆశలు వదిలేసుకుని మరచిపోయారు. మతిస్థిమితం కోల్పోయిన రామక్క ఎక్కడెక్కడో తిరిగి మహారాష్ట్ర చేరుకుంది. మొదట రామక్కను మహారాష్ట్రకు చెందిన సేవాసంకల్ స్వచ్ఛంద సంస్థ చేరదీసింది. కొంత కాలం ఆశ్రమం కల్పించింది.అనంతరం ముంబాయిలోని శ్రద్ధ ఫౌండేషన్ నిర్వాహకులకు రామక్కను అప్పగించారు. వారు రామక్కకు వైద్యం అందించారు. దీంతో ఆమె ఆరోగ్యం కొంతమేర కుదురుకోవడంతో రామక్క తమ కుటుంబసభ్యుల వివరాలను వారికి తెలియజేసింది. తనది ఖానాపురం అని తెలిపింది. దీంతో ఫౌండేషన్ నిర్వాహకులు రహాన్, సురేఖ, ప్రదీప్, నీలేశ్, గణేశ్ గురువారం అంబులెన్స్‌లో రామక్కను ముంబాయి నుంచి ఖానాపురానికి తీసుకువచ్చారు. రామక్క తెలిపిన వివరాల ప్రకారం కుమారుడు కృష్ణ, కూతురు నారగోని పద్మ, య[illegible] అప్పగించారు. దీంతో ఒక్కసారిగా కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మృతిచెందిందని అనుకున్న తల్లి 30 ఏళ్ల తరువాత తిరిగి రావడంతో కుటుంబసభ్యుల సంతోషాలకు అవదులు లేకుండా పోయా[illegible] వారి కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. రామక్కను చేరదీసి చికిత్స అందించిన శ్రద్ధ ఫౌండేషన్ నిర్వాహకులను గ్రామస్థులు అభినందించారుఅభినందించారు.

p Kumar
ou, Renuka Shinde and 11 others

**HYDERABAD News TELUGU**




**EENADU AUGUST 2018**



# భరత్ వట్వాని అనే నేను...

## ఆ బాధ నాకు తెలుసు

## అమ్మ ప్రోత్సాహం...

## ప్రకృతి ఒడిలో...

## తర్వాత ఎవరు?

## వ్యక్తిగతం

## ఆనందంగా ఉంది

## హైదరాబాద్ నుంచి...

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**ANDHRAJYOTHY**
**Visakhapatnam**

**FEBRUARY 2021**

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

విశాఖపట్నం
పల్లెల్లో నారీ భేరీ
- జనరల్ స్థానాల్లోనూ సత్తా చాటిన మహిళలు
- 528 పంచాయతీల్లో విజయ బావుటా

కరోనా పరీక్షలకు క్యూ

వైసీపీకి రెబెల్స్?
- అభ్యర్థిత్వం ఆశించి భంగపడిన వారంతా ఇండిపెండెంట్లుగా కొనసాగుతామంటూ ప్రకటనలు
- అసంతృప్తులను బుజ్జగించేందుకు పార్టీ పెద్దల యత్నం

- వివరాలు జిల్లా పేజీలో

ఆదివారం | 28-2-2021 | పేజీలు: 14 + 32 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 61 సంచిక (Issue) : 314 | శ్రీశార్వరినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, కృష్ణపక్షం; తిథి: పాడ్యమి ఉ. 11.19 తదుపరి విదియ; నక్షత్రం: పుబ్బ ఉ. 9.36 తదుపరి ఉత్తర; వర్జ్యం: సా. 4.12-5.40; దుర్ముహూర్తం: సా. 4.45-5.32; అమృతఘడియలు: రా. 1.01-2.29; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.38; సూర్యాస్తమయం: 6.18 | విశాఖపట్నం సిటీ

# నాడు తప్పిపోయి..

- ఐదేళ్ల తర్వాత స్వగ్రామం చేరుకున్న రామలక్ష్మి
- ఆనందంలో కుటుంబ సభ్యులు

**వేపాడ, ఫిబ్రవరి 27:** మతి స్థిమితం కోల్పోయి అదృశ్యమైన జగ్గయ్యపేట గ్రామానికి చెందిన కోసూరి రామలక్ష్మి ఐదేళ్ల తర్వాత సాధారణ మహిళగా ఇంటికి వచ్చింది. పోలీసులు, ఓ స్వచ్ఛంద సంస్థ చొరవతో శనివారం స్వగృహానికి చేరుకుంది. పూర్తిగా ఆరోగ్యంతో ఉన్న ఆమెను చూసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందపడ్డారు. వివరాల్లోకి వెళితే.. రామలక్ష్మి మతి స్థిమితం కోల్పోయి కొన్నాళ్ల పాటు అచేతనంగా గ్రామంలో తిరిగేది. ఉన్నట్టుండి ఐదేళ్ల కిందట అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు ఎంత వేతికినా జాడ కానరాకపోవడంతో చేసేది లేక ప్రయత్నా లు విరమించుకున్నారు. దాదాపు ఆమెను మరచిపోయారు. గమ్యం లేని ఆమె ప్రయాణం మహారాష్ట్ర వరకు సాగింది. అక్కడి పోలీసులు రామలక్ష్మి పరిస్థితిని గమనించి అక్కడే ఉన్న శారదా ఫౌండేషన్‌కు 2019లో అప్పగించారు. ఏడాదిన్నర పాటు ఫౌండేషన్ వారు సపర్యలు చేసి వైద్య సేవలు అందించడంతో రామలక్ష్మి మతి స్థిమితం నుంచి బయటపడింది. సాదారణ స్థితికి చేరుకోవడంతో ఫౌండేషన్ వారు ఆమె వివరాల కోసం ఆరా తీశారు. చివరకు స్వగ్రామం తెలుసుకుని శనివారం జగ్గయ్యపేటకు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సాధారణ స్థితికి చేరుకున్న రామలక్ష్మి అందరినీ గుర్తించగలగడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



రామలక్ష్మిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

శారదా ఫౌండేషన్ వారు నాలుగు నెలలకు సరిపడా మందులు అందించడంతో పాటు మరో రెండేళ్ల పాటు మందులు వాడాలని చెప్పారు. మందులు అయిపోగానే సమాచారమిస్తే ఉచితంగా పంపిస్తామని ఫౌండేషన్ ప్రతినిధి ఫర్జానాఅన్వారి తెలిపారు. రామలక్ష్మి వచ్చిన విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట గ్రామ పెద్దలు వి.శ్రీను, రమణ, రమేష్ తదితరులు ముందుకొచ్చి రామలక్ష్మికి ఒంటరి మహిళా పింఛన్‌తో పాటు పక్కా గృహం నిర్మాణం చేపట్టి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**ANDHRA PRADESH**

**News**

**TELUGU**

**VISAKHA SAMACHARAM**

**Visakhapatnam**

**FEBRUARY 2021**

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

సంపుటి : 31 సంచిక : 131 విశాఖపట్నం, 28 ఫిబ్రవరి 2021 ఆదివారం E-mail : vspnews@gmail.com, పే

Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram,

# ఇంటికి చేరుకున్న రామలక్ష్మి



**వేపాడ, ఫిబ్రవరి 28, విశాఖటుడే :**

వేపాడ మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన కోసూరు రామలక్ష్మి, 5 సంవత్సరాల తర్వాత ఇంటికి చేరుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలకు వెళితే రామలక్ష్మి కి 15, సంవ త్సరాల క్రితం లక్కవరపుకోట మండలానికి చెందిన కల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీనును వివాహం చేసుకొని మగబిడ్డకు జన్మనిచ్చింది. గర్భంతో ఉన్న సమయంలో ఇంటి సమీపంలో కూర్చొని ఉండగా తలపైన కొబ్బరి చెట్టు నుండి కొబ్బరికాయ నేరుగా తలపై పడడం వలన అనారోగ్యం పాలయింది. అప్పటినుండి మతిస్థిమితం కోల్పోవడంతో కాపురానికి పంపించలేదుని కుటుంబ సభ్యులు తెలిపారు. నాటి నుండి వేపాడ మండలం జగ్గయ్యపేట గ్రామంలో పుట్టింటిలో రామలక్ష్మి జీవనం సాగిస్తుంది. కొన్ని రోజులకే తల్లి చనిపోవడంతో రోడ్డున పడ్డ రామలక్ష్మికి మేనమామ ఆశ్రయం కల్పించినప్పటికీ, ఊర్లో తిరుగుతూ 5 సంవత్సరాల క్రితం ఆచూకీ కనిపించకుండా పోయింది. దీంతో గ్రామంలో ఉన్న గ్రామ స్తులు చనిపోయింది ఏమో అనుకున్నారు. అయితే మహారాష్ట్రలో శారద ఫౌండేషన్ వారికి మహారాష్ట్ర పోలీ సులు 2019 లో అప్పజెప్పడం తో ఏడాది న్నర పాటు సేవలు అందించడంతో సాధారణ స్థితికి చేరుకుందని దీంతో ఫౌండేషన్ సభ్యులు ఫర్జానా అంసారీ సోషల్ వర్కర్ ను సహాయం ఇచ్చి స్వగ్రామమైన జగ్గయ్యపేట కు పంపించారు. దీంతో కుటుంబీకుల అయిన రామలక్ష్మి చూసి మేనమామ శంకర్రావు, మేనత్త వరలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు. శారదా పౌండేషన్ నుండి నాలుగు నెలలు కు సంబంధించి మందులు ఇచ్చి, మరో రెండేళ్ల పాటు మందులు వాడాల్సి ఉంటుందని చెప్పారు. మందులు అయిపోగానే సమాచారం అందిస్తే కొరియర్ ద్వారా ఉచితంగా మందులు అందిస్తామని పౌండేషన్ సోషల్ వర్కర్ ఫర్జానా అన్సారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంటాకు శ్రీను,రమణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI**
**Visakhapatnam**

**FEBRUARY 2021**

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 13
సంచిక: 338



'నా అక్కలూ..చెల్లెళ్లు...తమ్ముళ్ల కళ్లలో
వెలుగులు చూసినపుడే
నా నిజమైన పుట్టిన రోజు'



## ఇల్లు విడిచి వెళ్లిన ఐదేళ్లకు మళ్లీ ప్రత్యక్షం

- మతి స్థిమితం కోల్పోయి ఇల్లు విడిచి వెళ్లిన వివాహిత
- మహారాష్ట్ర చేరి కోలుకుని తిరిగి ఇంటికి..
- ఆనందంలో కుటుంబ సభ్యులు

**వేపాడ(శృంగవరపుకోట):** మతిస్థిమితం కోల్పోయి ఐదేళ్ల కిందట ఇల్లు విడిచి వెళ్లిపోయింది.. ఎంత వెదికినా దొరక్కపోవడంతో ఇక ఆమెపై ఆశలు వదిలేసుకున్నారు. ఈ తరుణంలో ఉన్న ఫళంగా శనివారం ఆమె ఇంటి ముందు ప్రత్యక్షమవడంతో కుటుంబ సభ్యులు నమ్మలేకపోయారు. విజయనగరం జిల్లా వేపాడ మండలం జగ్గయ్యపేటకు చెందిన కోసూరు రామలక్ష్మి(35)కి కొన్నేళ్ల కిందట లక్కవరపుకోట మండలం కళ్లేపల్లిరేగకు చెందిన వ్యక్తితో వివాహమైంది. గర్భిణిగా ఉన్న ఆమె ప్రసవం కోసం పుట్టింటికి వెళ్లింది. ఇంతలో ఆమె తలపై చెట్టుపై నుంచి ఓ కొబ్బరికాయ పడటంతో మతిస్థిమితం కోల్పోయింది. అనంతరం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే మతిస్థిమితం లేని రామలక్ష్మిని మెట్టినింటికి పంపేందుకు తల్లి ఇష్టపడలేదు. దీంతో భర్త బిడ్డను తీసుకెళ్లి ఆ తర్వాత మరో పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లకు రామలక్ష్మి తల్లి కాలం చేయడంతో మేనమామ శంకర్రావు సంరక్షణలో ఉంటోంది. ఇదిలా ఉండగా ఐదేళ్ల కిందట ఆమె ఇల్లు విడిచి వెళ్లిపోయింది. ఆమె కోసం అన్ని చోట్లా వెతికినా ఫలితం లేకపోయింది.



రామలక్ష్మిని మేనమామ, మేనత్తలకు అప్పగిస్తున్న ఫౌండేషన్ సోషల్ వర్కర్ అన్సారీ

2019 ఆగస్టు 9న మహారాష్ట్రలోని రాయఘడ్ జిల్లా ఖరాజిత్ పోలీసులకు రామలక్ష్మి చిక్కింది. ఆమెను స్టేషన్ సమీపంలోని శారద ఫౌండేషన్‌కు అప్పగించారు. అక్కడి సేవకులు ఆమెను కంటికి రెప్పలా కాపాడుతూ సుమారు ఏడాదిన్నర పాటు వైద్య సేవలు అందించారు. ఆ వైద్యంతో రామలక్ష్మి మెల్లగా కోలుకుంది. పాత జ్ఞాపకాలు గుర్తుకురావడంతో గోడలపై చిరునామాలు, బంధువుల పేర్లు రాయడాన్ని ఫౌండేషన్ సభ్యులు గుర్తించారు. ఫౌండేషన్‌కు చెందిన సోషల్ వర్కర్ ఫర్జాన అన్సారీ సాయంతో శుక్రవారం రాత్రికి జగ్గయ్యపేటలోని మేనమామ ఇంటికి చేరుకుంది. ఎప్పుడో ఐదేళ్ల కిందట ఇల్లు విడిచి వెళ్లిన తన మేనకోడలు మళ్లీ సాధారణ మనిషిలా మారి ఇంటికి చేరడంతో మేనమామ, మేనత్తల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

ఈనాడు
విజయనగరం
ఆదివారం ఫిబ్రవరి 28, 2021

# ఐదేళ్ల తర్వాత ఇంటికి..



రామలక్ష్మిని అప్పగిస్తున్న ఫర్జానా

వేపాడ, న్యూస్‌టుడే: ఐదేళ్ల క్రితం అదృశ్యమైన మహిళ ఎట్టకేలకు ఇంటికి చేరిన ఘటన మండలంలోని జగ్గయ్యపేటలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోనూరు రామలక్ష్మికి కళ్లేపల్లికి చెందిన శ్రీనుతో పదేళ్ల క్రితం వివాహమైంది. గర్భిణిగా ఉన్న సమయంలో చెట్టు నుంచి కొబ్బరికాయ తలపైపడి మతిస్థిమితం కోల్పోయింది. మగశిశువుకు జన్మనిచ్చినప్పటికీ ఎవరినీ గుర్తుపట్టలేకపోయింది. భార్యను చూసుకోవాల్సిన భర్త కుమారుడ్ని తీసుకుని వెళ్లిపోయాడు. మనోవేదనతో ఆమె కన్నతల్లి మృతి చెందింది. అనాథగా మారడంతో మేనమామ కుటుంబం ఆదరించింది. ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో రోడ్లపై తిరుగుతుండగా కొంత మంది యువకులు విశాఖలోని మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న క్రమంలో అదృశ్యం కావడంతో చనిపోయిందని భావించారు. కానీ మహారాష్ట్ర చేరుకుంది. పోలీసులు అక్కడి శారదా ఫౌండేషనుకు అప్పగించడంతో ఐదేళ్లపాటు వైద్యం అందించారు. సాధారణ స్థితికి చేరుకొని ఇంటి చిరునామా చెప్పడంతో సంస్థ సభ్యురాలు ఫర్జానా అంసారీ ఆమెను శనివారం తీసుకొచ్చారు. రామలక్ష్మిని చూసి మేనమామ శంకర్రావు, మేనత్త వరలక్ష్మి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Vizianagaram**

**FEBRUARY 2021**

ANDHRA PRADESH
News

TELUGU

SAKSHI
Mahabubnagar

OCTOBER 2021

సాక్షి
నారాయణపేట

శుక్రవారం । 29 । అక్టోబర్ । 2021

# తప్పిపోయిన వ్యక్తి అప్పగింత

- ఇంటికి చేర్చిన రాజస్థాన్ స్వచ్ఛంద సంస్థ

కృష్ణా: తప్పిపోయిన వ్యక్తిని చేరదీసి, కుటుంబ సభ్యులకు అప్పగించారు ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు. మండలంలోని గుర్జాల్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కాశప్ప నాలుగేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలోనే ఇంటి నుంచి తప్పిపోయాడు. క్రిష్ణా రైల్వేస్టేషన్ నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చేరిన అతన్ని స్థానికులు ఓ స్వచ్ఛంద సంస్థకు చేర్చారు. వారు మహారాష్ట్రలోని బోరివెలి పట్టణంలోని శ్రద్ధ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. నిర్వాహకులు చేరదీయడంతో పాటు వైద్యం చేయించడంతో ఆశప్ప కోలుకున్నాడు. ఇదిలా ఉండగా కుటుంబ సభ్యులు ఇక్కడ ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలోనే ఇటీవల గ్రామానికి చెందిన శివరాజ్‌పాటేల్ తన ఫేస్‌బుక్ ఖాతాలో, ట్విటర్‌లో ఇతని ఆచూకీ లభిస్తే తనకు సమాచారం ఇవ్వాలని కాశప్ప ఫొటో, తనఫోన్ నంబర్ పోస్టు చేశాడు. దీంతో రెండు రోజుల క్రితం స్వచ్ఛంద సంస్థ వారినుంచి ఫోన్ వచ్చింది. పూర్తి వివరాలు తెలియజేయడంతో నిర్ధారించుకున్న వారు గురువారం ఇక్కడికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మ, ఆయన తనయుడు శివరాజ్‌పాటేల్ మాట్లాడారు. కాశప్పను చేరదీసి వైద్యం అందించడం గొప్పవిషయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. ఇక్కడికి వచ్చిన వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



ఇంటికి చేరిన ఆశప్ప
(పసుపుపచ్చ టీషర్ట్ వేసుకున్న వ్యక్తి)

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAMAYA JYOTHI**
**Mahabubnagar**

**OCTOBER 2021**

# తప్పిపోయిన యువకుడు కాశప్ప అప్పగింత




సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కృష్ణ :

మూడు సంవత్సరాల క్రితం ఇంటి నుండి తపిపోయిన కాశప్ప, అనే యువకుడిని మహారాష్ట్ర రాష్ట్రము లోని రాయిగాడ్ జిల్లా, కర్జత్ స్టేషన్, వెన్ గన్ గ్రామములోని ఆశ్రమం శ్రద్ధ రెహాబిలిటేషన్ ఫౌండేషన్ డా,, భరత్ వట్ వాణీ వారి ఆధ్వర్యంలో మతిస్థిమితం లేని యువకుడిని తమ ఫౌండేషన్ అక్కున చేర్చుకుని చికిత్స నిర్వహించి మామూలు మనిషిగా మార్చారు. శ్రద్ధ రిహాబిలిటేషన్ సోషల్ వర్కర్స్ బస్వరాజు, రామకాంత్, అజయ్ రాన్ సూరి ,గణేష్ రణ్ దెవ్ ,ప్రశాంత్ ఆధ్వర్యంలో కాశప్ప చిరునామా తెలుసుకుని తల్లీ తండ్రి కి అప్పచెప్పిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని గురుజాల గ్రామనికి చేరుకుని గ్రామా పెద్దలు జడ్పీటీసీ, అంజనమ్మ పాటిల్, శివారాజ్ పాటిల్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో వారి తల్లిదండ్రులకు కాశప్ప అప్పగించారు. దీంతో 3 సంవత్సరాల క్రితం నుండి తప్పి పోయిన తన కొడుకును చూసి తల్లిదండ్రులు సంతోషంగా కొడుకును అలింగనం చేసున్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు శ్రద్ధ రెహబి లి టేషన్ ఫౌండేషన్ సభ్యులకు శాలువా మరియు పూలమాలలతో సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులు, మరియు గ్రామస్తులు , శ్రద్ధ రేహబి లి టేషన్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
మహబూబ్‌నగర్ | వనపర్తి | నాగర్ కర్నూల్ | జోగులాంబ | నారాయణపేట
శుక్రవారం | 29 అక్టోబర్ 2021



ఫౌండేషన్ సభ్యులను సన్మానిస్తున్న జడ్పిటిసి తనయుడు శివరాజ్ పాటిల్

## నాలుగేళ్ళ క్రితం తప్పిపోయిన వ్యక్తి

**- శ్రద్ధ రెహాబీ లిటేషన్ ఫౌండేషన్ వారి సహాయంతో తిరిగొచ్చిన వైనం**

కృష్ణ, అక్టోబర్ 28 (ప్రభ న్యూస్) : గత నాలుగేళ్ళ క్రితం తప్పిపోయిన వ్యక్తి తిరిగొచ్చారని కృష్ణ జడ్పిటిసి తనయుడు తెరాస మండల యువ నాయకులు శివరాజ్ పాటిల్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గురజల్ గ్రామానికి చెందిన కాశప్ప అనే యువకుడు గత నాలుగేళ్ళ క్రితం ఇంటి నుంచి వెళ్ళి తప్పిపోయాడని అప్పటి నుండి ఎక్కడ వెతికిన ఆయన ఆచూకి లభించలేదని ఆయన తెలిపారు. ఆచూకి లభిస్తే జడ్పిటిసి తనయుడు శివరాజ్ పాటిల్ ఫోన్ నెంబర్‌ను సెల్‌ఫోన్‌లో కాశప్ప ఫోటోతో సహా వివరాలను పెట్టడం జరిగిందన్నారు. దీంతో శ్రద్ధ రెహాబి లిటేషన్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ భారత్ షోషల్ వర్కర్స్ బస్వరాజ్, రమాకాంత్, అజేయ్, గణేష్, ప్రశాంత్‌లు తప్పిపోయిన వ్యక్తిని గుర్తించి తమ వద్ద నాలుగేళ్ళ పాటు ఉంచుకున్నారు. దీంతో ఆయన సోషల్ మీడియంలో శివరాజ్‌పాటిల్ తప్పిపోయిన వ్యక్తి ఫోటోతో పాటు వివరాలను పెట్టడంతో వారు గమనించి కాశప్పను గురువారం ఇంటికి తీసుకొచ్చారు. నాలుగేళ్ళ తర్వాత ఇంటికి వచ్చిన కాశప్పను కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో పౌండేషన్ సభ్యులను జడ్పిటిసి అంజనమ్మ తనయుడు తెరాస నేత శివరాజ్ పాటిల్ వారికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు పౌండేషన్ వారిని కృతజ్ఞతలు తెలిపారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**ANDHRA PRABHA**
**Mahabubnagar**

**OCTOBER 2021**

**ANDHRA PRADESH News**

**TELUGU**

**ANDHRAJYOTHY Narayanpet**

**OCTOBER 2021**

ABN ఆంధ్రజ్యోతి

NARAYANPET

నాగేష్, హన్మంతు, లక్ష్మయ్య, అంజయ్య పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువకుడు తల్లిదండ్రులకు అప్పగింత




యువకుడిని తల్లిదండ్రులకు అప్పగించిన సభ్యులు

కృష్ణ, అక్టోబరు 28 : మతిస్థిమితం లేని యువకుడిని శ్రద్ధ రెహబీ లిటేషన్ ఫౌండేషన్ సంస్థ ఆద్వర్యంలో గురువారం తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మండలంలోని గురుజాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఐదు సంవత్సరాల క్రితం ఇంటి నుంచి తప్పిపోయిన కాశప్ప అనే యువకుడిని శ్రద్ధ రెహబీ లిటేషన్ ఫౌండేషన్ డాక్టర్ భరత్ ఆద్వర్యంలో మతిస్థిమితం లేని యువకుడిని అక్కున చేర్చుకొని చికిత్స నిర్వహించారు. బస్వరాజు, రమాకాంత్, అజయ్ రాన్, సూరి, గణేష్ రణ్‌దీప్, ప్రశాంత్ ఆద్వర్యంలో చిరునామా తెలుసుకొని గురువారం గ్రామానికి చేరుకున్నారు. జడ్పీటీసీ అంజనమ్మ పాటిల్, శివరాజ్ పాటిల్ సమక్షంలో వారి తల్లిదండ్రులకు కాశప్పను అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శ్రద్ధ రెహబీ లిటేషన్ ఫౌండేషన్ సభ్యులకు శాలువా, పూలమాలతో సత్కరించారు.

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY
pati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad,

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Brahmapur**

**NOVEMBER 2021**

# చనిపోయాడనుకున్న భర్త 20ఏళ్లకి ప్రత్యక్షం

**బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే:** కుటుంబ పోషణకు ఇల్లు విడిచి ఉపాధి కోసం సూరత్ (గుజరాత్) వెళ్లిన భర్త ఇరవై ఏళ్లకు కూడా తిరిగిరాలేదు. ఆయన కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఆయన ఎక్కడో మృతిచెందాడని అంతా భావించారు. అయితే ఆయన శుక్రవారం అనూహ్యంగా ఇంటికి చేరుకోవడంతో భార్య తీవ్ర ఉద్వేగానికి గురైంది. ఈ ఆసక్తికర ఘటన ఒడిశాలోని గంజాం జిల్లా దారాకోట సమితిలోని సర్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. శిబరామ్ నాయక్(60) ఉపాధి నిమిత్తం సూరత్ వెళ్లాడు. రోజుల తరబడి వెతికినా పని దొరక్కపోవడంతో మానసికంగా కుంగిపోయి తన ఊరు, పేరు మరచి అక్కడ రోడ్లపై తిరుగుతూ, ఫుట్‌పాత్‌ల మీద నిద్రపోయేవాడు. ఇలా 19 ఏళ్లు దారి తెన్నూ తెలియక తిరుగుతున్న ఆయనను సంవత్సరం క్రితం ముంబయికి చెందిన శ్రద్ధా పునరావాస సంస్థ చేరదీసింది. ఏడాదిపాటు చికిత్స, కౌన్సెలింగ్ చేయడంతో సాధారణ మనిషి అయిన శిబరామ్ తన వివరాలు చెప్పడంతో సంస్థ ప్రతినిధులు ఆయనను సొంత ఊరికి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.




శిబరామ్ నాయక్ (పసుపు రంగు టీ షర్టు). చిత్రంలో భార్య, సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్ దాస్

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI**
**Visakhapatnam**

**MARCH 2022**

సాక్షి
విశాఖ సిటీ
సోమవారం। 28। మార్చి। 2022


# ఆరేళ్ల తర్వాత ఆత్మీయుల చెంతకు...

- కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ఏయూటీడీ సిబ్బంది

అల్లిపురం (విశాఖ దక్షిణ): ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఆరేళ్ల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు చేరుకున్నారు ఇద్దరు మహిళలు. ఏమైపోయారో అనుకున్న వారు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే... పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, పశ్చిమ మిథునాపూర్ జిల్లా, డంగల్సా గ్రామానికి చెందిన నీలిమ గుర్రై (40), ఒడిశా రాష్ట్రం, బొలంగీర్ జిల్లా, టిట్లాఘర్ మండలం, ది సువాగ్‌పూర్ గ్రామానికి చెందిన జ్యోత్స్న (38) 2017లో నగరంలోని రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో మతి సిమితం లేకుండా తిరుగుతూ ఉండేవారు. వారిని గురించిన ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గల నిరాశ్రయ వసతి గృహానికి తరలించారు. అనంతరం వారిని చినవాల్తేరులోని మానసిక వైద్యశాలలో చేర్పించి చికిత్స అందజేశారు. గత ఐదేళ్లలో వారికి చికిత్స అందించడంతో గతం గుర్తుకొచ్చింది. వారి పేర్లు, కుటుంబ సభ్యుల వివరాలు ఏయుటీడీ సిబ్బందికి తెలియజేయడంతో మనోబంధు కార్యక్రమంలో భాగంగా పూణేకు చెందిన శ్రద్ధ ఫౌండేషన్ ప్రతినిధి రామకృష్ణరాజు ద్వారా వారి వివరాలు తెలియజేశారు. వారి కుటుంబాలను గుర్తించి సొంత గ్రామాలకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరేళ్ల కిందటి నుంచి కనిపించకుండా పోయిన వారు ఒక్కసారిగా ప్రత్యక్షమవడంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామసులు ఆనందం, హర్షం వ్యక్తం చేశారు. ఇంతకాలం



కుటుంబ సభ్యులతో ఆనందం వ్యక్తం చేస్తున్న నీలిమ గుర్రై (పత్రాలు పట్టుకున్న మహిళ)



కుటుంబ సభ్యులను చేరుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న ఒడిశాకు చెందిన జ్యోత్స్న (పత్రాలు పట్టుకున్న మహిళ)

వారిని ఆదరించి, వైద్యం అందించి తమ ఇంటికి చేర్చడంలో సహాయపడిన ఏయూటీడీ సంస కార్యదర్శి ప్రగడ వాసు, శ్రద్ధ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**ANDHRA PRADESH**

**News**

**TELUGU**

**ANDHRAJYOTHY**
**Visakhapatnam**

**MARCH 2022**

www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

## 'కొవిడ్' రింగ్‌టోన్‌కు స్వస్తి

**టెలికాం కంపెనీలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు**

"కరోనా వైరస్‌తో ఇప్పుడు యావత్ దేశం పోరాడుతోంది. మనమంతా ఆ వ్యాధితో పోరాడాలి. రోగితో కాదు..." ఇది కొవిడ్ వ్యాప్తి మొదలైన తొలినాళ్లలో మన ఫోన్లలో వినిపించిన రింగ్‌టోన్!!

"నమస్కారం.. కొవిడ్-19 అన్‌లాక్ ప్రక్రియ ఇప్పుడు దేశమంతటా మొదలైంది. ఇలాంటి సమయంలో అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి వెళ్లకండి" అంటూ మరో రింగ్‌టోన్ ఫోన్లలో మోగింది!!

న్యూఢిల్లీ, మార్చి 27 : "జబ్ తక్ దవాయీ నహీ.. తబ్ తక్ కోయీ ఢిలాయీ నహీ" అంటూ బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ కంచు కంఠంతో వినిపించిన కాలర్ ట్యూన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు!! ఇవన్నీ చరిత్రలో కలిసిపోనున్నాయి. దేశంలో కరోనా వ్యాప్తి అదుపులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో కొవిడ్ కాలర్ ట్యూన్లకు ఇక స్వస్తి

మిగతా 12వ పేజీలో...

సోమవారం | 28-3-2022 | పేజీలు: 12 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 62 సంచిక (Issue) : 342 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bangalore

# కుటుంబ సభ్యుల చెంతకు నిరాశ్రయులు



తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరిన నీలిమ, జ్యోత్స్న (చేతిలో పేపర్లు ఉన్నవారు)

**అక్కయ్యపాలెం, మార్చి 27 :** ఆరేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి విశాఖపట్నంలోని రోడ్లపై తిరుగుతున్న షీలా అలియాస్ నీలిమా గుర్రై, కల్యాణి అలియాస్ జోత్స్నలను ఎట్టకేలకు వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ శ్రీనివాసు తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పశ్చిమ మిధినిపూర్ జిల్లా డంగల్సా గ్రామానికి చెందిన నీలిమా గుర్రై, ఒరిస్సా రాష్ట్రం బోలంగీర్ జిల్లా, టిట్లాఘర్ మండలం, సువాగ్ పూర్ గ్రామానికి చెందిన జ్యోత్స్నలు ఆరేళ్లక్రితం నగరానికి చేరుకున్నారన్నారు. మతిస్థిమితిలేని వీరు దిక్కుతోచని స్థితిలో రోడ్లపై తిరుగుతుండగా ఏయూటీడీ సిబ్బంది గుర్తించారని, వారికి ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. అనంతరం విశాఖ మానసిక ఆస్పత్రిలో చికిత్స చేయించడంతో వారు కోలుకున్నారన్నారు. అయితే కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియక పోవడంతో స్వస్థత పొందిన తర్వాత కూడా మూడేళ్ల నుంచి ఆశ్రమంలోనే ఉంటున్నారని చెప్పారు. ఎట్టకేలకు పూణేకు చెందిన శ్రద్ధ ఫౌండేషన్ సహకారంతో బాధితుల కుటుంబ సభ్యులను గుర్తించి ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా వారికి అప్పగించినట్లు వివరించారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Vijayawada**

**MARCH 2022**

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

# దీర్ఘకాలిక వ్యాధుల కంటే.. మానసిక రుగ్మతలే ప్రమాదకరం

- 2030 నాటికి 33%కు చేరుకోనున్న మానసిక రోగులు
- 'ఈనాడు'తో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత భరత్ వట్వాని



ఈనాడు, అమరావతి: దీర్ఘకాలిక వ్యాధుల కంటే... మానసిక రుగ్మతలు ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత డాక్టర్ భరత్ వట్వాని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావడం.. మంచి, చెడుల గురించి చెప్పేవారు ఇళ్లలో లేకపోవడం, ఉన్నవారూ తగిన సమయం కేటాయించలేకపోవడం వంటి కారణాలతో మానసిక రుగ్మతలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయన్నారు. మహారాష్ట్రకు చెందిన ఈయన రోడ్లపై తిరిగే మానసిక రోగులకు 'శ్రద్ధ రీహాబిలిటేషన్ ఫౌండేషన్' ద్వారా పునర్జన్మ ఇస్తున్నారు. విజయవాడ వచ్చిన సందర్భంగా భరత్ 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

## మానసిక రుగ్మతలు పెరిగే అవకాశం

ప్రపంచ ఆరోగ్యసంస్థ అధ్యయనం ప్రకారం 2030 నాటికి మొత్తం జనాభాలో 33% మానసిక సమస్యలతో బాధపడుతుంటారు. మానసిక రుగ్మతల చికిత్స నగరాలు, పట్టణాల్లోనే అందుబాటులో ఉండటంతో పల్లెల్లో మానసిక సమస్యలు ప్రాథమిక స్థాయిలో ఉన్నవారికి తగిన సలహాలు, సూచనలు అందడంలేదు. 2019లో రోజూ 381 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బెంగళూరులోని నిమ్హాన్స్ లెక్కల ప్రకారం దేశంలోని 13.7% మందికి మానసిక రుగ్మతలున్నాయి. 1.9% మంది తీవ్ర మానసిక సమస్యలతో ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎలాంటి గూడూ లేని భారతీయులు 18 లక్షలు కాగా, వీరిలో సుమారు 50%కు మానసిక సమస్యలున్నాయి.

## గ్రామీణ ప్రాంతాల్లో వివక్ష తక్కువ

మానసిక రుగ్మతలతో బాధపడే వారికి గ్రామాల్లో సాంత్వన చేకూరుతోంది. పట్టణాల్లో ఇది కనిపించడం లేదు. చిన్న కుటుంబాల్లో వీరిపై దృష్టిపెట్టే అవకాశం లేక.. ఒంటరిగా ఉండేవారిలో మానసిక సమస్యలు ఎక్కువవుతున్నాయి. కొవిడ్ సమయంలో కుంగుబాటు సమస్యలు పెరిగాయి. ఆత్మహత్య ఆలోచనలను కుటుంబసభ్యులు ముందుగానే పసిగట్టి... జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలు దక్కుతాయి. నిరుద్యోగ ప్రభావం కూడా మానసిక సమస్యలకు కారణమవుతోంది.

అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి పది లక్షల జనాభాకు 60-200 మంది మానసిక వైద్యనిపుణులు ఉన్నారు. కనీసం 30 మంది అవసరం కాగా, మనదేశంలో ఆరుగురే ఉన్నారు.

## ఏపీతో త్వరలో ఒప్పందం

ముంబయి నగరానికి 90 కిలోమీటర్ల దూరంలో 'కర్జత్'లోని ఆరున్నర ఎకరాల్లో మానసిక రుగ్మతలున్నవారికి చికిత్స అందించి సాధారణ స్థితికి వచ్చాక కుటుంబసభ్యుల వద్దకు పంపుతున్నాం. తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లోనూ మా ఫౌండేషన్ తరఫున సేవలు కొనసాగుతున్నాయి. త్వరలో మానసిక రోగులకు చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖతో ఒప్పందం చేసుకుంటాం. ఇప్పటికే ఏపీకి చెందిన 'మనోబంధు' సంస్థ ద్వారా విశాఖలో ఇతర రాష్ట్రాలకు చెందిన తొమ్మిది మంది మానసిక రోగులకు మా ఆశ్రమంలో గత జనవరి నుంచి చికిత్స అందిస్తున్నాం. చికిత్స అందించిన అనంతరం వారిచ్చే సమాచారాన్ని బట్టి స్వస్థలాలకు పంపుతున్నాం. సంస్థ నిర్వహణ వ్యయాన్ని దాతలే భరిస్తున్నారు.

**TELANGANA**
**News**

**TELUGU**

**ANDHRA PRABHA**
**Mahabubnagar**

**MAY 2022**

సంపుటి: 61 • సంచిక: 12
హైదరాబాద్ • పేజీలు: 10 • వెల: 5.00
శుక్రవారం 6 మే 2022
Published from: Hyderabad | Karimnagar | Nizamabad | Suryapet | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Kurnool | Anantapur | Nellore

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

## మతిస్థిమితం కోల్పోయిన మహిళను
# ఇంటికి చేర్చిన స్వచ్ఛంద సంస్థ



**కోయిల్‌కొండ,మే 5 ప్రభాతవార్త :** ఉన్నఊరిలో ఉపాధి కరువు కావడంతో బతుకు దెరువు కోసం పొట్ట చేతబట్టుకుని కూలీ పనులు చేసుకోవడానికి మండలంలోని ఉబ్బుడి తండా గ్రామ పంచాయతీకి చెందిన ఎ. శాంతి కుటుంబ సభ్యులు గత మూడు సంవత్సరాల క్రిందట మహారాష్ట్రకు వలస వెళ్లారు. కుటుంబ సభ్యులంతా కూలీ పనులు చేస్తూ కాలం వెళ్లదీస్తుండగా కుటుంబంలోని శాంతి ఆరోగ్యం క్షీణించి మతిస్థిమితం కోల్పోయి ముంబయిలోని దాదర్‌లో తిరుగుతుండగా పోలీసులకు దొరికింది. పోలీసులుఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా.అంజలి మతిస్థిమితం కోల్పోయిన శాంతికి వైద్యం అందించడంతో కోలుకుని మామూలు మనిషిగా మారింది. దాదార్‌లోని శారద రిబిల్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ డా.భరత్‌కుఅప్పగించింది. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తమ సోషల్ వర్కర్ లక్ష్మిప్రియ ద్వారా గురువారం శాంతిని తన సొంత గ్రామమైన కోయిల్‌కొండ మండలంలోని ఉబ్బుడంతాండాకు చేర్చి గ్రామసర్పంచ్ శాంతిభాయి హరిసింగ్‌కు అప్పగించి వెళ్లారు. శాంతిని చూడడానికి గిరిజన మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో తండా గిరిజనులు ఉన్నారు.

**TELANGANA**
**News**

**TELUGU**

**SAKSHI**
**Mahabubnagar**

**MAY 2022**


# సాక్షి

## విశాఖ సిటీ

సోమవారం । 28 । మార్చి । 2022


# ఏడాది తర్వాత ఇంటికి..

● మతిస్థిమితం కోల్పోయిన మహిళ

మహబూబాబాద్: మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళ ఏడాది తర్వాత ఇంటికి చేరిన ఘటన జిల్లా కేంద్రం శివారు పత్తిపాక కాలనీలో జరిగింది. స్వచ్ఛంద సంస్థ సహకారంతో కౌన్సిలర్ బానోత్ రవినాయక్ చొరవతో సోమవారం ఆమె ఇంటికి చేరింది. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పత్తిపాక కాలనీకి చెందిన బానోత్ కౌసల్య మతిస్థిమితం కోల్పోయి ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె జాడ కానరాలేదు. ఈ క్రమంలో ఆమె ముంబై రోడ్లపై తిరుగుతుంటే అక్కడి శ్రద్ధ అనే స్వచ్ఛంద సంస్థ చేరదీసి ఆరునెలల పాటు వైద్యం చేయించింది. ఆమె చాలా వరకు కోలుకోగా సంస్థ నిర్వాహకులు వివరాలు తెలుసుకొని మానుకోట పోలీసులకు



కౌసల్యను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న కౌన్సిలర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు

సమాచారం అందించారు. పోలీసులు స్థానిక కౌన్సిలర్ బానోత్ రవినాయక్‌కు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో కౌన్సిలర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బస్వరాజ్‌తో ఫోన్‌లో మాట్లాడి కౌసల్య మానుకోటకు వచ్చేలా చొరవ తీసుకున్నారు. ఆమెను ఇంటికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Chittoor**

**MARCH 2023**

# మతిస్థిమితం కోల్పోయి... ఏడేళ్లకు స్వగ్రామానికి!

## లభించని కుటుంబసభ్యుల ఆచూకీ


ఫౌండేషన్ ప్రతినిధులతో మహిళ

**బుక్కపట్నం, న్యూస్‌టుడే :** మతిస్థిమితం కోల్పోయి వైద్యం సాయంతో కోలుకున్న మహిళ చిరునామా కోసం పుణెకు చెందిన శ్రద్ధ ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం బుక్కపట్నం వచ్చారు. వివారాల్లోకి వెళితే 2016లో మతిస్థిమితం లేని మహిళ పుణె వీధుల్లో సంచరిస్తుండగా శ్రద్ధ ఫౌండేషన్ చేరదీసింది. అప్పటి నుంచి ఆమెకు ముంబయిలోని ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలను అందించింది. ఆరోగ్యం కుదటపడి ఈనెల ఒకటిన నాగమ్మకు జీవితంలో జరిగిన ఘటనలు గుర్తుకొచ్చాయి. భర్త పేరు శ్రీరాములు, కుమార్తెలు రాధ, భార్గవిలని, తమది బుక్కపట్నమని చెప్పటంతో చిరునామా కోసం ఫౌండేషన్ ప్రతినిధులు ప్రదీప్, మరొక యువతితో కలిసి నాగమ్మను గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామంలో ఆరా తీస్తే ఎవరూ లేనట్లు తెలిసింది. దీంతో విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థులతో ఎస్సై నరసింహుడు లోతుగా విచారించినా ఫలితం కనిపించలేదు. దీంతో రాత్రిబస చేసేందుకు నాగమ్మతో పాటు ఫౌండేషన్ ప్రతినిధులను పుట్టపర్తిలోని వృద్ధాశ్రమానికి వెళ్లారు.

**ANDHRA PRADESH News**

**TELUGU**

**ANDHRAJYOTHY Visakhapatnam**

**FEBRUARY 2024**

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

విశాఖపట్నం సిటీ

ANDHRAJYOTHI

సంపుటి (Volume) : 64
సంచిక (Issue) : 309

23-2-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50

...da | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallag...

# కుటుంబ సభ్యుల చెంతకు నిరాశ్రయుడు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 22 : టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని ఏయూటీడీ నిరాశ్రయులవసతి గృహంలో ఆశ్రయంపొందుతున్న దయాబా (50)ని ఒడిశాలోని సుందర్‌ఘడ్ జిల్లా మెయిడాలోని సవిందపూర్‌గ్రామంలో ఉన్న సోదరుడుకి శ్రద్ధా ఫౌండేషన్ ప్రతినిధులు అప్పగించినట్లు వసతి గృహం మేనేజర్ కె.జ్యోతిర్మయి తెలిపారు. గతేడాది ఆగస్టులో నగరంలోని ఫుట్‌పాత్‌పై దయనీయ స్థితిలో ఉన్న ఆయనను రెస్క్యూ చేసి మానసిక ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించామన్నారు. ఆయన కోలుకోవడంతో పేరు, వివరాలు చెప్పారన్నారు. దీంతో దయాభాను గురువారం శ్రద్ధాఫౌండేషన్ ప్రతినిధులు ఆయన సోదరుడివద్ద చేర్చారు.



దయాబాను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న శ్రద్ధా ఫౌండేషన్ ప్రతినిధులు

ANDHRA PRADESH
News

TELUGU

ANDHRAJYOTHY
Visakhapatnam

FEBRUARY 2024


www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

24-2-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 310 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: పౌర్ణమి సా. 6.01 తదుపరి పాడ్యమి; నక్షత్రం: మఖ రా. 10.21 తదుప
వర్జ్యం: ఉ 8.53-10.41; దుర్ముహూర్తం: ఉ. 6.41-8.14; అమృతఘడియలు: రా. 7.39-9.27; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.41; సూర్యాస్తమయం:

ada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda |


## కుటుంబ సభ్యుల చెంతకు నిరాశ్రయురాలు



కుటుంబ సభ్యులతో ఫాతిమ

దొండపర్తి, ఫిబ్రవరి 23: టీఎస్సార్ కాంపెక్స్‌లోని ఏయూటీడీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న ఫాతిమని శ్రద్ధా ఫౌండేషన్ ప్రతినిధులు..ఆమె సోదరుడు రషీద్ అలీగాజీకి అప్పగించినట్లు గృహం మేనేజర్ కె. జ్యోతిర్మయి తెలిపారు. ఫాతిమ తన భర్త వివాహేతర సంబంధాన్ని చూసి తట్టుకోలేక మానసిక ఒత్తిడితో 9 నెలల క్రితం పశ్చిమ బెంగాల్‌లోని మజిల్ పుర తాలుకాలోని బిల్వార గ్రామం నుంచి విశాఖకు వచ్చేసింది. కంచరపాలెం పోలీసుల సహకారంతో గత అక్టోబరులో ఫాతిమను రెస్క్యూ చేసి వైద్యం అందించినట్లు చెప్పారు. కోలుకోవడంతో ఆమెను సోదరుడు రషీద్‌కు అప్పగించామన్నారు.

**ANDHRA PRADESH News**

**TELUGU**

**EENADU Visakhapatnam**

**MARCH 2025**

ఈనాడు
epaper.eenadu.net

# కుటుంబ సభ్యులకు మహిళ అప్పగింత

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న ఓ మహిళను మేనేజర్ ఎ.మమత ఆధ్వర్యంలో సంబంధిత కుటుంబీకుల చెంతకు చేర్చారు. ఆ వివరాలిలా.. ఉత్తరప్రదేశ్‌లోని ఎటోలి ప్రాంతానికి చెందిన కిరణ్ (30) అనే మహిళ మతిస్థిమితం లేకుండా నగరంలో సంచరించగా.. ఆమెను మానసిక వైద్యశాలలో చేర్పించారు. అక్కడ ఆరోగ్యం మెరుగుపడడంతో ఆమెని కేంద్రానికి తీసుకువచ్చి వసతి కల్పించారు. తర్వాత బంధువుల వివరాలు తెలుసుకుని వారికి సమాచారం అందించారు. శ్రద్ధా ఫౌండేషన్ సాయంతో ఆదివారం ఆమెను కుటుంబీకులకు అప్పగించినట్లు మమత ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



మహిళను కుటుంబం చెంతకు చేర్చిన ఫౌండేషన్ సభ్యులు

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**EENADU**
**Visakhapatnam**

**APRIL 2025**

ఈనాడు
epaper.eenadu.net

# కుటుంబ సభ్యులకు అప్పగింత



ప్రభాత్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించిన ఫౌండేషన్ సభ్యులు

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : అసోంకు చెందిన కేఆర్ ప్రభాత్ (48) ఉపాధి నిమిత్తం స్నేహితుడితో కలిసి నగరానికి వచ్చారు. స్నేహితుడు మోసం చేసి బ్యాగ్‌తో పరారయ్యాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో నగరంలో తిరుగుతుండగా.. సమాచారం అందుకున్న జీవీఎంసీ నిరాశ్రయుల వసతిగృహ మేనేజర్ ఎ.మమత ప్రభాత్‌ను కేంద్రానికి తీసుకువచ్చి వసతి కల్పించారు. వివరాలు తెలుసుకుని బంధువులకు సమాచారం అందించారు. శ్రద్ధా ఫౌండేషన్ సాయంతో కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సోమవారం మమత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI**
**Visakhapatnam**

**APRIL 2025**

సాక్షి

# ఆశ్రమం నుంచి కుటుంబం చెంతకు



**అస్సాంలోని కుటుంబ సభ్యుల చెంతకు చేరిన ప్రభాత్**



**ఆశ్రమానికి తీసుకొస్తున్న మమత (ఫైల్)**

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజు పాలెం జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం పొందిన అస్సాంకు చెందిన వ్యక్తిని సోమవారం కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. వివరాలు... ఆర్నెల్ల కిందట కంచరపాలెం ఫుట్ పాత్ మీద ప్రభాత్ అనే వ్యక్తి ఉండడం గమనించిన బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత అతనికి ఆశ్రయం కల్పించారు. కుటుంబ సభ్యులు వివరాలు రాబట్టారు. అస్సాం దగ్గర కిటోల్ లంగ్సో గ్రామం అని, ఉపాధి కోసం తన స్నేహితుడితో బయటకు వస్తే మోసం చేశాడని వివరించాడు. దీంతో షెల్టర్ మేనేజర్ మమత ప్రత్యేక చొరవ తీసుకొని ఓ స్వచ్ఛంద సంస్థ సహాయంతో అతన్ని అస్సాంలో ఉన్న కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. ప్రభాత్‌ను చూసి భార్య పిల్లలు ఆనందంతో మేనేజర్ మమతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**PRABHA NEWS**
**Visakhapatnam**

**APRIL 2025**

ఆంధ్రప్రభ

# కుటుంబ సభ్యుల చెంతకు అస్సాం వ్యక్తి



ఎన్ఏడి, ఏప్రిల్ 14(ఆంధ్ర ప్ర): స్నేహితుడి చేతిలో మోసపోయి ఫుట్ పాత్ పై సేద తీరుతున్న వ్యక్తికి ఆశ్రయం కల్పించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.ఈ మేరకు వివరాలను బుచ్చిరాజుపాలెం పట్టణ నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ ఎల్లేటి మమత వెల్లడించారు.కంచరపాలెం ఫుట్ పాత్ మీద ఆరు నెలలు క్రితం ప్రభాత్ కేఆర్ అనే వ్యక్తి ఉండడం గమనించిన బుచ్చి రాజు పాలెం జీవీఎంసీ షెల్టర్ కి తీసుకువచ్చి ఆశ్రయం కల్పించి కుటుంబ సభ్యులు వివరాలు తెలుకునే ప్రయత్నం చేశారు. అతని పేరు ప్ర భాత్ అని ఊరు అస్సాం దగ్గర కితోయ్ లంగోసో గ్రామం అని, ఉపాధి కోసం తన స్నేహితునితో బయటకు వచ్చానని,కానీ తన స్నేహితుడు తనను మోసం చేసి తన బ్యాగ్ తీసుకొని వెళ్ళిపోవడంతో. వైజాగ్ లో ట్రైన్ ఆగడం తో ఇక్కడ దిగిపోయి ఊరు ఎలా వెళ్లాలో తెలియక 3 నెలలు నుంచి కంచరపాలెం ఫుట్ పాత్ మీద ఉన్నాడు. ఎలాగైనా తనని ఊరు పంపించమని కన్నీటిపర్యంతయ్యాడు. శ్రద్ధా ఫౌండేషన్ సహాయం తో ప్రభాత్ ని అస్సాం లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రభాత్ ని చూసిన భార్య పిల్లలు సంతోషం వ్యక్తం చేసి మేనేజర్ మమత, శ్రద్ధా ఫౌండేషన్ టీమ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ANDHRA PRADESH**
**News**

**TELUGU**

**SAKSHI**
**Visakhapatnam**

**APRIL 2025**

సాక్షి

# కుటుంబ సభ్యుల చెంతకు జార్ఖండ్ వాసి



కుటుంబ సభ్యులతో నితీష్ కుమార్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజు పాలెం జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం పొందిన వ్యక్తిని కుటుంబం చెంతకు చేర్చేలా షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మూడు నెలల కిందట కంచరపాలెం ఫుట్ పాత్ మీద ఒక వ్యక్తి మానసిక పరిస్థితి బాగోక తిరుగుతూ ఉండడం గమనించిన కంచరపాలెం పోలీసులు జీవీఎంసీ షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత సమాచారం ఇచ్చారు. ఆమె వెంటనే స్పందించి అతడికి షెల్టర్‌లో ఆశ్రయం కల్పించారు. అతని వివరాలు ఆరా తీయడంతో తన పేరు నితీష్ కుమార్ అని, తనది జార్ఖండ్ దగ్గర ఇర్బా పహంతోళి గ్రామం చెప్పాడు. దీంతో షెల్టర్ మేనేజర్ మమత నితీష్ కుమార్‌ను వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. ఎక్కడ వెతికినా దొరకని తన కొడుకు ఒక్కసారిగా కళ్ల ముందుకు వచ్చేసరికి ఆ తల్లి కన్నీటి పర్యంతమైంది. తమ బిడ్డను అప్పగించినందుకు షెల్టర్ మేనేజర్ మమతకు ధన్యవాదాలు తెలిపారు.